


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 172 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 30 మంగళవారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# ఒంటరి... పోరాటం



బలం.. బలగం ఉన్నా...అంతా ఒక్కరేనా...

ప్రతిపక్షదాడులను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలం

టి కాంగ్రెస్‌లో ఉదాసీన వైఖరి

స్పందించాల్సిన రీతిలో స్పందించని మంత్రులు, ఎమ్మెల్యేలు

స్వయంగా సీఎం జవాబు చెప్పుకోవాల్సిన పరిస్థితి

**ఇంత బలం బలగం ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తున్నట్లు కనిపిస్తోందా? నిజమే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గమనిస్తే? ప్రతిపక్షం దాడిని ఎదుర్కోవడంలో కాంగ్రెస్‌లో స్పష్టమైన వైఫల్యం కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. అసెంబ్లీ లాబీల్లోనూ ఇదేవిధమైన చర్చ జరుగుతుండటం తెలంగాణ కాంగ్రెస్‌లో ఉదాసీన వైఖరిని బయటపెడుతోందంటున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇటీవల సచివాలయంలో కొందరు మంత్రులకు క్లాసు పీకినా?. పెద్దగా ఫలితం కనిపించడం లేదంటున్నారు.**

హైదరాబాద్, జూలై 29 సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రతిపక్షాలు అటాక్ చేస్తుంటే? కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కౌంటర్ అటాక్ చేయడంలో విఫలమవుతున్నారా..అసెంబ్లీలో పదేపదే సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగాల్సివస్తుందా? అసెంబ్లీ లాబీల్లో జరుగుతున్న చర్చేంటి? సీనియర్ నేతలు సైతం అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో ఎందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు? అన్నింటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కరే సరిపోతారని భావిస్తున్నారా..? 65 మంది ఎమ్మెల్యేలు.. కారు దిగేసి కొత్తగా జతకట్టిన ఎమ్మెల్యేలు మరో 10 మంది? ఇందులో సీఎం రేవంత్‌రెడ్డి కాకుండా 11 మంది మంత్రులు? అదనంగా నలుగురు విప్‌లు? శాసనసభలో పూర్తి ఆధిపత్యం.ఇంత బలం బలగం ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తున్నట్లు కనిపిస్తోందా? నిజమే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గమనిస్తే? ప్రతిపక్షం దాడిని ఎదుర్కోవడంలో కాంగ్రెస్‌లో స్పష్టమైన వైఫల్యం కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. అసెంబ్లీ లాబీల్లోనూ ఇదేవిధమైన చర్చ జరుగుతుండటం తెలంగాణ కాంగ్రెస్‌లో ఉదాసీన వైఖరిని బయటపెడుతోందంటున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2లో

## నేడు ఇండియా కూటమి ర్యాలీ



జుడిషియల్ కస్టడీలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ నేడు జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీలో అందులో భాగస్వామ్య పక్షాలైన ఆప్‌తోపాటు కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్‌తోసహా అనేక పార్టీలు పాల్గొంటాయని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం వెల్లడించారు.

2

నిరుద్యోగుల హామీలు

## ఎప్పుడు నెరవేరుస్తారు?

ఇచ్చిన హామీల అమలెప్పుడు?

డీఏ, పీఆర్సీ ఎప్పుడిస్తరు?

2

పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి

అసెంబ్లీ పద్దులపై చర్చలో మాజీ మంత్రి హరీశ్ రావు

ఉద్యోగులు, నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీ సం రూ.కోటి లోపు ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు.



## జైపాల్ రెడ్డి కృషితోనే తెలంగాణకు 54 శాతం విద్యుత్

విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతుంది

యూపీఏ నిర్ణయాలతో హైదరాబాద్‌కు ఆదాయం

సీఎం రేవంత్ రెడ్డి



2

విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. విభజన చట్టంలో లేని స్పీకింగ్ ఆర్డర్‌ను విద్యుత్ విషయంలో 54 శాతం తెలంగాణకు వచ్చేలా జైపాల్‌రెడ్డి కృషి చేశారని కొనియాడారు.

## శాటిలైట్ టోల్ వసూళ్లు..

త్వరలో మూతపడనున్న టోల్ గేట్లు

ప్రయాణించే దూరాన్ని ట్రాక్ చేయనున్న ఉపగ్రహం

ప్రపంచంలోనే జీపీఎస్‌తో మొదటి విధానం

హైదరాబాద్, జూలై 29, హైవేలపై ప్రయాణించాలంటే కచ్చితంగా టోల్ చెల్లించాల్సిందే. ఇందుకోసం లైన్‌లో వెయిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఒకప్పుడు డబ్బులు చెల్లించే విధానం నుంచి నేడు ఫాస్ట్‌ట్రాక్‌కి అప్‌గ్రేడ్ అవుతూ వచ్చాము. అయితే ఇకపై అసలు టోల్ ప్లాజాలే ఉండవు. అదేంటి టోల్ ప్లాజాలు లేకపోతే టోల్ ఎలా వసూలు చేస్తారనే సందేహం కచ్చితంగా వస్తుంది కదూ! దేశంలో శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. అసలు ఎలాంటి టోల్ ప్లాజాలు లేకుండానే వాహనదారుల బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు టోల్ రూపంలో కట్ అవుతాయిత్వరలోనే దేశంలోని అన్ని టోల్ ప్లాజాలను మూసివేయనున్నట్లు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ స్థానంలో శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు



విధానాన్ని అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంతకీ శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అంటే ఏంటి.? అసలు ఇది ఎలా పనిచేస్తుంది.? ఈ విధానంలో డబ్బులు ఎలా కట్ అవుతాయో ఇప్పుడు

మిగతా 2లో

## మద్దతు ధరపై మొసలి కన్నీళ్లు వద్దు

**లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దీటుగా జవాబు**

2



కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా జవాబిచ్చారు.

## ఇన్‌చార్జి గవర్నర్‌కు ఘన వీడ్కోలు

సీపీ రాధాకృష్ణన్‌ను సన్మానించిన సీఎం రేవంత్

కొత్త గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ



2

రాష్ట్ర ఇన్‌చార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు రాజ్‌భవన్ సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు పలికింది. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపిక అందజేసి శాలువాతో సన్మానించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### నేడు ఇండియా కూటమి ర్యాలీ

ఢిల్లీ: జుడిషియల్ కస్టడీలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ నేడు జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీలో అందులో భాగస్వామ్య పక్షాలైన ఆప్‌తోపాటు కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్‌తోసహా అనేక పార్టీలు పాల్గొంటాయని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం వెల్లడించారు. జైలులో కేజ్రీవాల్‌ను చంపడానికి బిజెపి కుట్రపన్నిందని, జూన్ 3 నుంచి జులై 7 మధ్య కేజ్రీవాల్ సుగర్ లెవల్స్ 34 సార్లు పడిపోయినట్లు చూపుతున్న వైద్య నివేదికే ఇందుకు సాక్షమని ఆప్ ఆరోపిస్తోంది. మంగళవారం జరగనున్న ర్యాలీలో కాంగ్రెస్, ఎస్‌పి, టిఎంసి, డిఎంకె, సిపిఐ, జెఎంఎం, ఎన్‌సిపి(శరద్ పవార్), శివసేన(యుబిటి), సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పాల్గొంటున్నట్లు సంజయ్ సింగ్ తెలిపారు. మరో రెండు, మూడు పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన చెప్పారు. అయితే ర్యాలీలో పాల్గొనే నాయకుల పేర్లు మంగళవారం నాడే చెబుతామని ఆయన తెలిపారు.

### మద్దతు ధరపై మొసలి కన్నీళ్లు వద్దు:

ఢిల్లీ: కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా జవాబిచ్చారు. కనీస మద్దతు ధరపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని చురకలంటించారు. మద్దతు ధరపై మొసలి కన్నీళ్లు వద్దని సెటైర్ వేశారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయలేమని 2013లో పార్లమెంట్ సాక్షిగా మీరే చెప్పారని, సభలో చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు రూ.15 వేల ఆర్థిక సహాయం, వరికి రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతుల క్షేమానికి కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. సభను తప్పుదారి పట్టించవద్దని రాహుల్ గాంధీపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

### ఇన్‌చార్జి గవర్నర్‌కు ఘన వీడ్కోలు

హైదరాబాద్, జూలై 29 : రాష్ట్ర ఇన్‌చార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు రాజ్‌భవన్ సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు పలికింది. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపిక అందజేసి శాలువాతో సన్మానించారు. రాధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆయన త్వరలోనే అకడ బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ కొత్త గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 31న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. త్రిపురకు చెందిన జిష్టుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

### తెలంగాణ అథ్లెట్స్ కు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్పారిస్ ఒలింపిక్స్ 2024లో ఆయా కేటగిరీల తొలి దశల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోన్న తెలంగాణ అథ్లెట్స్ నిఖత్ జరీన్(బాక్సింగ్), శ్రీజ ఆకుల (టేబుల్ టెన్నిస్), పీవీ సింధు (బ్యాడ్మింటన్) లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అలాగే తన ఈవెంట్ కోసం సిద్ధమవుతోన్న ఇషా సింగ్ (షూటింగ్)కు కూడా సీఎం గారు బెస్ట్ విషెస్ చెప్పారు. వీరంతా తర్వాతి దశల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించి విజయంతో దేశానికి మెడల్స్ సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

### తెలంగాణ చరిత్ర తొలగింపును ఆపండి:

హైదరాబాద్, జూలై 29 : కాంగ్రెస్ సర్కారు గత ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని కుట్రపూరితంగా తొలగిస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేప ట్టి సమాచారాన్ని కాపాడాలని సీఎస్ శాంతికుమారిని కోరారు. ఈ అంశంపై గతంలో తాను బహిరంగ లేఖ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని తొలగించిందని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తొలగించిన సమాచారమంతా తెలంగాణ చరిత్రలో అంతర్భాగమని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్ర, ము ఖ్యమైన సమాచారమంతా భవిష్యత్తు త రాలకు అందిచేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చర్య లు తీసుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

### ఒంటరి పోరాటం ?

కూడా ఇటీవల సచివాలయంలో కొందరు మంత్రులకు క్లాసు పీకినా?. పెద్దగా ఫలితం కనిపించడం లేదంటున్నారు. ప్రతి చిన్నవిషయానికి తానే స్పందించాల్సివస్తోందని.. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకోవాలని గతంలో సీఎం చెప్పినా? ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూ సీఎం వార్నింగ్‌ను సీరియస్‌గా తీసుకోలేదని అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి తేలిపోయిందంటున్నారుబడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డితో పాటు?చివరకు కొత్తగా సభలో అడుగుపెట్టిన కౌశిక్ రెడ్డిలాంటి ఎమ్మెల్యేలు సైతం?. సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తుంటే.. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించాల్సిన రీతిలో స్పందించడం లేదనే గుసగుసలు విన్పిస్తున్నాయి. అంతేకాదు? మరికొందరైతే విపక్ష నేతలు చేస్తున్న విమర్శలను ఎంజాయ్ చేస్తూ ముసిముసిగా నవ్వుకుంటున్నారట. అందుకే సభా నాయకుడిగా ఉన్నప్పటికీ తనపై వస్తున్న విమర్శలకు సీఎం రేవంత్‌రెడ్డే స్వయంగా జవాబు చెప్పుకోవల్సి వస్తుందనే టాక్ విన్పిస్తుంది. ప్రతిపక్షం విమర్శలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు లైట్ తీసుకోవడం ఏంటనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. శాసనసభ లాబీల్లోనూ ఇదే విషయమై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆసక్తికర చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సర్వసాధారణం. పైగా సభానాయకుడిగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేయడమూ కామనే? అయితే విపక్షాలను కంట్రోల్ చేయడానికి సభానాయకుడు కన్నా, మంత్రులు, విప్, ఎమ్మెల్యేలే ఎక్కువగా చొరవచూపుతుంటారు. అంతా అయిపోయాక ముఖ్యమంత్రి మాట్లాడి ఆ అంశానికి ఫుల్‌స్టాప్ పెడుతుంటారు. ఏ శాసనసభలోనైనా ఇదే తీరు కనిపిస్తుంటుంది. ఐతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య సమన్వయం కనిపించడం లేదంటున్నారు. ప్రతిపక్షం విమర్శలపై కౌంటర్ ఇచ్చే బాధ్యతను ఒకరిద్దరు తప్ప? మంత్రులెవరూ పెద్దగా భుజాలపై వేసుకోకపోవడంతో భారమంతా సీఎం రేవంత్‌రెడ్డిపైనే పడుతోంది. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూ చర్చల్లో పెద్దగా భాగస్వాములు కాలేకపోవడమే దీనికి కారణమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ తరఫున జూనియర్ ఎమ్మెల్యేలే ఎక్కువగా ఉన్నారు. దీంతో సీనియర్లతో సమన్వయం చేసుకోలేకపోతున్నారనే వాదన వినిపిస్తోంది. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వంటి కొద్ది మంది మాత్రమే అసెంబ్లీలో సీఎంతోపాటు ప్రతిపక్షాన్ని ఎదుర్కొంటున్నారు. సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన సబ్జెక్టు వచ్చినప్పుడు మాత్రమే అసెంబ్లీలో గళం విప్పుతున్నారు. ఇక మిగిలిన వారు ఎవరూ ప్రభుత్వంపై విమర్శలకు పెద్దగా స్పందిస్తున్న దాఖలా కనిపించడం లేదనే గుసగుసలు విన్పిస్తున్నాయి. సీఎం కూడా మంత్రులు కల్పించుకోవాలని సూచిస్తున్నా? వారు పెద్దగా పట్టించుకోకపోవడం అధికార పార్టీలోనే చర్చకు దారితీస్తోంది. అన్నీ సీఎం చూసుకుంటారులే అన్న ఉదాసీన ధోరణే మంత్రులు, ఎమ్మెల్యేల్లో ఎక్కువగా కనిపిస్తుండటంతో ప్రతిపక్షం పైచేయి సాధించేలా కనిపిస్తోందంటున్నారు. మరి ఈ పరిస్థితిని కాంగ్రెస్ ఎలా అధిగమిస్తుంది? అన్నదే ప్రశ్నార్థకంగా మారింది.

### శాటిలైట్ టోల్ వసూళ్లు

తెలుసుకుందాం..ప్రస్తుతం టోల్ చెల్లించాలంటే వాహనదారులు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నిలిపి లైన్‌లో ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. అయితే శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్‌లో, కారులో ఇన్‌స్టాల్ చేసిన ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా టోల్ కట్ అవుతుంది. శాటిలైట్ ఆటోమేటిక్‌గా కారు ప్రయాణించిన దూరాన్ని లెక్కిస్తుంది. దీని ఆధారంగా ఎంత టోల్ కట్ అవ్వాలో అంత ఆటోమెటిక్‌గా కట్ అవుతుంది. ఈ వ్యవస్థను శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ లేదా ఉఖూ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ అంటారు. శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్ కారులో ఇన్‌స్టాల్ చేసిన ఆన్ బోర్డ్ యూనిట్ సహాయంతో పనిచేస్తుంది. దీని సహాయంతో ఉపగ్రహం మీరు ప్రయాణిచిన దూరాన్ని ట్రాక్ చేస్తుంది. హైవేలపై ఏర్పాటు చేసిన కెమెరాల ఆధారంగా వాహన సమాచారం ఉపగ్రహానికి అందుతుంది. ఆన్ బోర్డ్ యూనిట్‌తో లింక్ చేసిన వాలెట్‌లో ఉండే డబ్బులు టోల్ రూపంలో కట్ అవుతాయి. ఆన్‌బోర్డ్ యూనిట్‌ను వాహనదారులు తమ వాహనాల్లో ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. కొత్తగా వచ్చే వాహనాల్లో ఈ వ్యవస్థ ఇన్‌బిల్ట్‌గా వచ్చే అవకాశం ఉంది. జీపీఎస్ ఆధారంగా టోల్ వసూలు చేసే ఈ విధానం ప్రపంచంలోనే మొదటిదని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. కొత్త టోల్ వసూలు విధానం అమలులోకి రావడంతో డ్రైవర్లు టోల్ వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల హైవేపై ట్రాఫిక్ జామ్ జరగదు, దీంతో సమయం వృథా అవ్వదు. ఈ విధానంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## నిరుద్యోగుల హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు?

హైదరాబాద్, జూలై 29 : ఉద్యోగులు, నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాటిని ఎపుడు అమలు చేస్తారో చెప్పాలని నిలదీశారు. నియామకాలకు సంబంధించి గతంలో ఉన్న జీవో 55ను మార్చి, జీవో 29 తేవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్-2 పోస్టులు రెండువేలకు, గ్రూప్-3 పోస్టులు మూడు వేలకు పెంచుతామని ఎన్నికలకు ముందు చెప్పారని, బస్సుయాత్రలు పెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు న్యాయ సమస్యల వంక చెప్తున్నారన్నారని విమర్శించారు. 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్-2 పోస్టులను 435 నుంచి 1032కు పెంచినట్టు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తక్షణం పెండింగ్ డీఏలు ఇస్తామని, మెరుగైన పీఆర్సీ ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తామన్నారని తెలిపారు. ఇవన్నీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు. గతంలో ఏటా మార్చి 31న రూ.5 కోట్లలోపు ఉన్న బిల్లులు క్లియర్ చేసేవాళ్లమని ఈసారి అలా జరగలేదన్నారు. కనీ సం రూ.కోటి లోపు ఉన్న బిల్లులను వెంట నే క్లియర్ చేయాలని కోరారు. కేంద్రం ఈజీఎస్ పథకం కింద రూ.800 కోట్లు వచ్చి 3 నెలలు అయ్యిందని, దానికి రాష్ట్ర గ్రాంటు రూ.350కోట్లు జమ చేయడం లేదన్నారు. రెండూ కలిపి 1100 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్‌శాఖ బాగా పనిచేస్తే వైద్యశాఖపై ఒత్తిడి తగ్గుతుందని, కానీ ఇప్పుడు దవాఖానలు రోగులతో నిండిపోయా యని తెలిపారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు పాత బకాయిలు చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారని, ఇప్పుడు పాత బకాయిలు ఇవ్వబోమని అంటున్నారని మండిపడ్డారు. మ ధ్యాహ్న భోజనానికి సంబంధించి బిల్లులు విడుదల చేయాలని కోరారు. జూలై పెన్షన్ రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జైపాల్ రెడ్డి కృషితోనే తెలంగాణకు 54 శాతం విద్యుత్

హైదరాబాద్: విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. విభజన చట్టంలో లేని స్పీకింగ్ ఆర్డర్‌ను విద్యుత్ విషయంలో 54 శాతం తెలంగాణకు వచ్చేలా జైపాల్‌రెడ్డి కృషి చేశారని కొనియాడారు. శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రకారం 36 శాతం తెలంగాణలో, 64 శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు 36 శాతం, ఎపికి 64 శాతం విద్యుత్ వచ్చేలా ఉందన్నారు. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్ రెడ్డి అని కొనియాడారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ దయ, జైపాల్ రెడ్డి కృషి వల్ల విద్యుత్ సమస్య నుంచి తెలంగాణ గట్టెక్కిందని గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కోనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్‌పై న్యాయవిచారణ జరుగుతోందని, విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే బిఆర్ఎస్ సభ్యుల నిజాయితీ బయటకు వచ్చేదని, న్యాయ విచారణ కోరిందీ వాళ్లేనని, ఇప్పుడు వద్దంటున్నది వాళ్లేనని దుయ్యబట్టారు. విద్యుత్‌పై విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని, విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌ను సోమవారం సాయంత్రం నియమిస్తామని స్పష్టం చేశారు. విచారణలో వీళ్ల అవినీతి బయటకు వస్తుందని అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సత్యహరిశ్చంద్రుడికి ప్రతిరూపం అని జగదీశ్వర్‌రెడ్డి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీశ్వర్‌రెడ్డి చర్లపల్లి జైల్లో ఉన్నట్లు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి చురకలంటించారు. బిహెచ్ఎల్ నుంచి సివిల్ వర్క్స్ అన్నీ వాళ్ల బినామీలకే ఇచ్చారని, ప్రైవేటు కాంట్రాక్టులు బిఆర్ఎస్ వాళ్లకు ఇవ్వడంతో పనుల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని సిఎం ఆరోపణలు చేశారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని టిడిపి అధినేత, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే నిర్ణయం తీసుకున్నారని, విద్యుత్ కోతలు ఉండకూడదని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. యుపిఎ ప్రభుత్వ నిర్ణయాల వల్లే హైదరాబాద్‌కు ఆదాయం పెరిగిందని కితాబిచ్చారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఇండిపెండెంట్ జర్నలిజం ఎక్కడ..?

నాణ్యమైన సమాచారాన్ని సేకరించి అందించడమే జర్నలిజం. ఎక్కడ ఏం జరిగినా తెలుసుకోవాలనే తాపత్రాయం ఉన్న పబ్లిక్ కు సమాచారం ఇచ్చేలా జర్నలిజం దోహదపడుతుంది. కానీ ఇక్కడ మాత్రం జర్నలిజం, మీడియా స్వేచ్ఛను కట్టడి చేసే ప్రయత్నాలే కొనసాగుతున్నాయి. నాణ్యమైన నిజాలు చెప్పే మీడియాకు ప్రభుత్వాల నుంచి కానీ, ఇతర మార్గాల నుంచి కానీ సపోర్టు లేకపోవడమే కాక సమస్యల్లోకి నెట్టేలా వ్యవహార శైలిని ప్రదర్శిస్తున్నరు. మూడో సారి ప్రధాని పదవి కోసం మోదీ పరోక్షంగా




జర్నలిజంపై చేసిన విధానాలను చూస్తుంటే అసలు జర్నలిజం అంటే ఆసక్తి, గౌరవం లేకుండా పోతోంది. జర్నలిజంపై నమ్మకం, విశ్వాసాన్ని నిర్వీర్యం అయ్యేలా చేస్తున్నారు. మూడోసారి ప్రధాని పదవి కోసం కలానికే సంకెళ్లు వేసే పరిస్థితి వచ్చింది. ఏకంగా మోదీ పాలనలో జర్నలిజంపై దాడులు పెరిగిపోయాయి. జర్నలిజంపై దాడుల విషయంలో భారత్ అగ్రస్థానంలో ఉందని ఇప్పటికే పలు సర్వేలు, వివిధ సంస్థల సూచీలు తెలియజేశాయి. జర్నలిజానికి భద్రత ఇవ్వడంలో భారత్ ప్రభుత్వం విఫలమైంది. జర్నలిస్టులపై దాడులు, పలు కేసుల్లో ఇరికించే విధానాలపై విచారణను సరైన పద్ధతిలో జరిపించడం లేదు. పత్రికా స్వేచ్ఛను అణిచివేస్తున్న వారిని అదుపుచేసే విధానం లేదు. మోదీకి వ్యతిరేకంగా నిజాలు చెప్పే గొంతుకను బలంగా నొక్కేస్తున్నారు. జర్నలిస్టులను సంబంధం లేని కేసుల్లో ఇరికించి వేధిస్తున్నారు. న్యూస్ క్లిక్ పై మోదీ వ్యవహరించిన తీరే దీనికి తాజా ఉదాహరణ.

మోదీ పాలనలో నిజమైన జర్నలిజానికి స్వేచ్ఛ లేదనడానికి కూడా ఇదే ఉదాహరణ. భావప్రకటన, పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కులు అనే విషయాన్ని మర్చిపోయేలా చేశారు. ప్రజాస్వామ్యానే హత్య చేసిన మోదీకి జర్నలిజం ఒక లెక్క కాదు. పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం దగ్గర బంధువులు. ఇటీవల మోదీ సమావేశమై జర్నలిస్టుల పరిరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్న వ్యాఖ్యలు మేడిపండు వ్యాఖ్యలే. జరిగేది మాత్రం మరొకటి. జర్నలిజంపై మోదీ వ్యవహార తీరే రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయి. తాజాగా ఆంధ్రలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై వార్తలు రాసిన డెక్కన్ క్రోనికల్ సంస్థపై దాడి ఘటన. ఇప్పటి వరకు నిందితులను పట్టుకోవడం, చర్యలు తీసుకోవడం లాంటివేవీలేవు. మోదీ తీరునే చంద్రబాబు కూడా అనుసరిస్తున్నారు. ఓ ప్రముఖ ప్రతికాపై ప్రత్యేక్షంగా దాడి జరిగితే చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదు. కాగా డెక్కన్ క్రోనికల్ పై దాడిని బాబు అనుకూల మీడియాలు విమర్శిస్తున్నాయి. అవాస్తవాలు ప్రచారం చేస్తే ఇదే గతి పడుతుందని చెప్పుకుంటున్నాయి. ఇది కూడా గతంలో చంద్రబాబు పత్రికలు ఉంటే ఏదిపడితే అది రాసేస్తారా.. అన్న వ్యాఖ్యలు చేశారు. ఇక రేటింగ్ కోసం, స్వార్థం కోసం ఆ పత్రికలు వేరే పత్రికలపై దాడి చేయాల్సిన పరిస్థితి. కట్టడి చేస్తున్న వ్యక్తులకు భయపడి పత్రికలు స్వేచ్ఛను తాకట్టు పెట్టి మరీ వ్యక్తుల నడుచుకోవాల్సిందే. వ్యతిరేకంగా వెళ్తే మాత్రం ఆపత్రికలపై ఆంక్షలు తప్పవు. ఈ ప్రత్యేక్ష ఘటనలు చూసిన మేధావులు, నిపుణులు స్వాతంత్ర జర్నలిజం సమాజానికి చేటు అనే భావనను కల్పించడం దారుణమని చెప్తున్నారు. ఇలాంటి నకిలీ భావనను తిరస్కరించి ఇండిపెండెంట్ జర్నలిజాన్ని కాపాడాల్సిన బాధ్యత పబ్లిక్ పై ఉందంటున్నారు. లేదంటే హక్కులు నిర్వీర్యం అయి వ్యక్తులు స్వార్థం కోసం సృష్టించే విధానాలకు బానిస కావల్సిందేనని హెచ్చరిస్తున్నారు ప్రముఖులు.


హరిప్రసాద్

# ఎంపీపీ స్పెషల్ పాఠశాలలో ఘనంగా విద్యా వారం

అక్షర విజేత, గోపాలపురం,శిక్ష సప్తా (విద్యా వారం)
భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం 2020 సంవత్సరం లో ప్రారంభం అయి 2024 కి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రభుత్వం జూలై 22 వ తేది నుండి 28 వ తేది వరకు శిక్షా సప్తా (విద్యావారం) గా ప్రకటించిన సందర్భముగా భోధన సామాగ్రి ప్రదర్శన భాషా గణితం లో పునాది అభ్యాస సకల్పయాత్ర,మరియు ప్రతిజ్ఞ క్రీడా దినం విద్యార్థిని విద్యార్థులతో క్రీడలు నిర్వహించడం, సాంస్కృతికకార్యక్రమాలునిర్వహణ. టెక్నాలజీ (సాంకేతికం) కంప్యూటర్ యొక్క విడి బాగాలు వివరణ. మొక్కలు నాటే కార్యక్రమం - వేప,మామిడి,నిమ్మ మొదలగు మొక్కలను సేకరించి పాఠశాల అవరణ లో నాటడం. జరిగింది సోమవారంశుభదిన్ భోజన్ తిథి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమాలు పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు ప్రధానోపాధ్యాయులు రేగని రామకృష్ణ , పి.శ్రీనివాస్ మాస్టారు,ఏం.నిరంజన్ కుమార్ మాస్టారు కె.వెంకట్రావు, నిర్వహించారు (శుభధిన్) తిథి కార్యక్రమం దాత గా బిజెపి జిల్లా నాయకులు దున్న సుమన్ బాబు హాజరై 1 వ తరగతి లో నూతనం గా ప్రవేశం పొందిన విద్యార్థులకు పలక ల ను, నోటు పుస్తకాలు పంపిణి చేశారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తో స్తితి గతులపై తెలుసుకొన్నారు.పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి పంచాయితీ సిబ్బంది రాకపోవడం సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్రమంలో బిజెపి నాయకులు, ఓరుగంటి వెంకట ప్రతిరాజు,సోనాయల వెంకట్. ఎం సాల్మన్ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు డా.రామకృష్ణ

అక్షర విజేతసంగారెడ్డి :విద్యా మరియు సామాజిక సేవా రంగాలలో సేవలకు గాను,జాతీయ విశ్వ విఖ్యాత కీర్తి పురస్కారమైన మహా మయూర పురస్కారం 2024 ను,సదాశివపేట మండల నిజాంపూర్(కె)ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్.రామకృష్ణ.పోట్రు అందుకున్నారు. 28మే 2024 సాయంత్రం త్యాగరాజు గానసభ హైదరాబాదులో గోసంరక్షణ సమితి చైర్మన్ ఆకుల విద్యాసాగర్ గురూజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా.రామకృష్ణ ఈ జాతీయ పురస్కారంను దైవజ్ఞ శర్మ,హంస నందిని,రవిబాబు చేతుల మీదుగా అందుకున్నారు.రామకృష్ణ మాట్లాడుతూ పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, పురస్కారం ఇచ్చి గౌరవించిన విశ్వ విఖ్యాత కీర్తి పురస్కార కమిటీ వారికి మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు



తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వన మూలికల నిపుణులు చీమల కోటేశ్వరి ,దైవజ్ఞ శర్మ, పర్యావరణవేత్త రవిబాబు, విశ్వహిందూ పరిషత్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా,ప్రముఖ కవి,రచయిత,దూడపాక.శ్రీధర్,రేవతి, పాల్గొన్నారు. జాతీయ పురస్కారం అందుకున్న డాక్టర్ రామకృష్ణ ను మండల విద్యాధికారి శంకర్,నోడల్ అధికారి సుధాకర్,నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, పి.ఆర్.టి.యు సంగారెడ్డి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ ,మదన్ గోపాల్,సదాశివపేట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు నారాయణరావు, ప్రవీణ్ కుమార్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు, బంధుమిత్రులు స్నేహితులు అభినందించారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు

అక్షర విజేత, గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలంగోపాలపురం ఉప్పరగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో. స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు



బట్టలు, బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ ,మాజీ ఎంపీటీసీ ప్రసాద్ బాబు ,మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు వెంకటేష్ నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తగరం బాలకిష్టి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన : జంగ బిచుపల్లి యాదవ్



అక్షర విజేత చిన్నంబావి చిన్నంబావి మండల పరిధిలోని కోప్పునూర్ గ్రామానికి చెందిన తగరం బాలకిష్టి నిన్న ఉదయం అనారోగ్యంతో మరణించినారు.ఈ విషయం తెలుసుకున్న కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగా బీచుపల్లి యాదవ్ వారి ఇంటిదగ్గరకు వచ్చి తగరం బాలకిష్టి మృతదేహాని పూలమాలతో నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ తో పాటు వడ్డేమాన్ బిచ్చన్న,తగరం రవివర్మ,వడ్డేమాన్ బాలస్వామి,తగరం పెద్ద లక్ష్మయ్య,వడ్డేమాన్ కురుమయ్య,తగరం కాన్షిరాం,తగరం కల్లు శ్రీను,కత్తి వెంకటస్వామి,తగరం కురుమయ్య,తగరం నాని,వడ్డేమాన్ సురేష్,కత్తి ఖాజా,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు నివాళులర్పించారు.

## రజకుల కుటుంబాలకు న్యాయం చేయండి..

అక్షర విజేత.అచ్చుతాపురంఅచ్చుతాపురం మండలంలో నునపర్తి గ్రామంలో సుమారు 40 కుటుంబాల రజకలకు సంబంధించి బట్టలు ఉతికే ఆరేసుకోనే స్థలం విషయమై అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారికి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా శ్రీ నలమారమ్మ రజక సంఘం తరపున సంఘ అధ్యక్ష కార్యదర్శులు దుప్పాడ ముసలి నాయుడు, తోకాడ రాజు ,దుప్పాడ రమేష్ ఫిర్యాదు చేసి మా రజకులకు న్యాయం చేయమని కలెక్టర్ గారిని కోరడం జరిగినది.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సీఈఐఆర్ వెబ్సైట్ పై అవగాహన కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట**ఫోన్ పోతే ఆందోళన పడవద్దు దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 20-ఏప్రిల్-2023 నుండి 29 సోమవారం రోజు వరకు 978 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి సూచించారు. సోమవారం రోజు వరకు 978 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరుగుతుంది. సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని సిద్దిపేట పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్. సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కమిషనర్ తెలిపారు. సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి.




అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా.. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుంది. సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అక్/ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి.. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం: సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో, సర్కిల్ పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని. సెల్ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈ ఐఆర్ అప్లికేషనన్ను సద్వినియోగం చేసుకోవాలని, ఫోను పెద్దదైన చిన్నదైనా అందులో ఉన్న డాటా చాలా ముఖ్యమని ఇప్పుడు ఆన్లైన్ ట్రాన్జక్షన్స్ ప్రతి ఒక్కరు కూడా సెల్ఫోన్ ద్వారానే చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ ఎక్కడ పడిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ లో డాటా ఎంట్రీ చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

# ఏడుపాయల్లో భక్తుల సౌకర్యార్థం 100 కాటేజీలను నిర్మించాలి

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి**

**అక్షరవిజేత, పాపన్నపేట** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన దేవాలయంగా విరాజిల్లుతున్న శ్రీ ఏడుపాయల ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం సదుపాయాల కల్పనకు 100 కాటేజీలను నిర్మించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేసినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహోత్సవాలు జరుగుతాయని సుమారు 20 లక్షల మంది భక్తులు హాజరవుతుంటారన్నారు. నిరంతరం రోజు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని, ఎంతో ప్రాశస్తం ఉన్న ఏడుపాయల్లో భక్తులకు మౌలిక వసతులు ఏర్పాటు అత్యంత ఆవశ్యకమ న్నారు. ఏడుపాయల్లో 100 కాటేజీల ఏర్పాటు, ఇంటర్నల్ డ్రైనేజీ సిస్టం, ముఖ్యంగా శానిటేషన్ లకు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసి భక్తుల సమస్యలను తీర్చే విధంగా



చర్యలు చేపట్టాలని మంత్రికి లేఖను అందజేసినట్లు తెలిపారు. ఏడుపాయల ఆలయ చైర్మన్ ప్రతిపాదనలను మంత్రి కి అందజేయగా సానుకులంగా స్పందించినట్లు శశిధర్ రెడ్డి వివరించారు. కామారెడ్డి-మెదక్ రెండు జిల్లాలను కలుపుతూ ఏర్పాటు చేస్తున్న ఏంకంపల్లి- పాపన్నపేట మండలం రామతీర్థం వయా ముద్దాపూర్ పాపన్నపేట వరకు రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించిన 22 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేసినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. పరిశీలించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు శశిధర్ రెడ్డి వివరించారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా

# రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుంది

**బిజెపి ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి నడిగోటు కిరణ్**

**అక్షర విజేత:చిగురుమామిడి :**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి చిగురుమామిడి మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి నడిగోట్టు కిరణ్ అన్నారు. ఇందుర్తి లో సోమవారం బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం అన్నారు. రైతులను
2లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీ పథకం విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా రుణమాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రోజు రైతులు అపరాదుల్లా తలవంచుకోవాల్సి వస్తుందని. కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు అందిస్తాం అన్న ఆర్థిక తోడ్పాటు విషయంలో



ప్రభుత్వం ఇంకా నోరు మెదపడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా అమలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కారు నేటికీ ఆదిశగా కార్యాచరణ చేయకపోవడం శోచనీయమని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీలను ఏటువంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమములో నాయకులు కన్నం శ్రీనివాస్, తాళ్ళ వంశీ కృష్ణ, నాము సంతోష్ , శ్రీరాముల లక్ష్మణ్, శ్రీను,సాయి, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ ల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి




**అక్షర విజేత సిద్దిపేట**జీవో నంబర్ 81, 85 ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల 3797 మంది వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారసత్వ వీఆర్ఏ ల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాజలింగం కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో వారసత్వ వీఆరీల సంఘం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 61 సంవత్సరాల వయసున్న వీఆర్ఎలు పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు

# ముత్యాలమ్మ ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న అందెల శ్రీరాముడు యాదవ్



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ లోని కమల నెహ్రూ కాలనీలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఫలహార బండి ఊరేగింపులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం అందెల శ్రీరాములు యాదవ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు,ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, సుల్లా ప్రభాకర్, వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాఘవేంద్ర ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, ముకేష్ ముదిరాజ్ కాలనీవాసులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చేపలు పడుతున్న పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై నరేష్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలంలోని సూరప్ప చెరువులో సోమవారం గాళాలు వేసి చేపలు పడుతున్న చిన్నపిల్లలను చూసిన ఎస్సై నరేష్ వర్షాల కారణంగా చెరువులన్నీ నిండాయని ప్రమాదకరంగా ఉన్నాయని చేపల వేటకు రావద్దని కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలు ఇంటికి పంపించారు.

# కృష్ణానది పరిహాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మక్తల్ సిఐ చంద్రశేఖర్

**అక్షర విజేత కృష్ణ** కర్ణాటక రాష్ట్రంలోని నారాయణపూర్ డ్యాం నుండి నీటి ప్రవాహం వస్తున్నందున కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈరోజు ఉదయం కృష్ణా నది పరివాహక ప్రాంతలైన వాసు నగర్, తంగేడి, కృష్ణ బ్రిడ్జి, దత్తాత్రేయ టెంపుల్ మొదలగు ప్రాంతాలను మక్తల్ సిఐ చంద్రశేఖర్, కృష్ణ ఎస్సై ఎండి నవీద్ పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. నారాయణపూర్ డ్యాం నుండి ఎక్కువ మొత్తంలో నేటి ప్రవాహం వస్తున్నందున పరిహార ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం నారాయణపూర్ డ్యాం నుండి నీటి ప్రవాహం భారీగా వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గరకు ఎవరు వెళ్లరాదని, చేపల వేటకు వెళ్లరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, కృష్ణా నది దగ్గరకు మేకలను, పశువులను మేతకు తీసుకువెళ్లరాదని చెప్పారు. పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి వెళ్లరాదని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# బార్ షాప్‌ల నుండి బెల్టు షాపులకు మద్యం అమ్మకం

- –బీర్లు మద్యం షాపుల్లో నిల్ ..బెల్ట్ షాపులో ఫుల్
- –గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- –ప్రతి మద్యం బాటీల్ పై అదనంగా 50రుపాయలు వసూలు
- –చోద్యం చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- –సిండికెట్ సింబల్స్ తో అమ్మకాలు
- –పెద్ద వంగర లో వైన్స్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులు




**అక్షర విజేత : పెద్ద వంగర, మహబూబాబాద్ ప్రతినిధి** బార్ షాపుల నుండి బెల్టు షాపులకు మధ్య అమ్మకం చేస్తూ లక్షలు కూడా పెట్టుకుంటున్న బార్ షాప్ యజమానులు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడమే దీనికి కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. అని పలుమార్లు అధికారులకు ఈ విషయంపై సమాచారం ఇచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చర్చనీ అంశంగా మారింది. వైన్ షాపులు సీక్రెట్ సిండికేట్ దందాకు తెరలేపి వైన్ షాప్ యజమానీ ద్వారా అధికారులకు నెలసరి వాటాలు అందుతున్నాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దందాల మూలంగా మందుబాబుల కుటుంబాలు రోడ్డున పడి లబోదిబోమంటున్నాయని విశ్వసనీయ సమాచారం. వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు తరలించే మద్యంపై సిండికేట్ స్టిక్కర్ పేరుతో అదనంగా 20 రూపాయలు వసూలు చేయడమే కాకుండా కెఎఫ్ స్ట్రాంగ్ బీర్ కి ప్రభుత్వం నిర్ణయించిన 160 రూపాయలు నిర్ణయిస్తే వైన్స్ షాప్ లు మాత్రం బెల్టు షాపుల నిర్వాహకులకు 180 రూపాయలు అమ్మకాలు జరపగా బెల్ట్ షాపు యజమానులు అదనంగా 40 రూపాయలు పెంచి 220 రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం మౌనం వహించడం అస్యస్పదంగా మారింది.



వైన్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులు:

వైన్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులై బెల్ట్ షాపు లపై దాడులు చేస్తూ మద్యం బాటీల్లను పట్టుకపోతున్నరనీ బెల్ట్ షాపు నిర్వాహకులే చెబుతుండటం గమనార్హం. ఇదిలా ఉంటే మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపు యజమానులు వేరే ప్రాంతం నుంచి మద్యం తీసుకువస్తే అంతే సంగతి! ఆ షాపులపై వైన్ షాపు యజమానుల సమాచారం అందించిన వెంటనే బెల్ట్ షాపులపై దాడి చేసి మద్యం సీసాలను పట్టుకపోవడం పరిపాటీగా మారింది. బెల్ట్ షాపులపై దాడి చేసి పట్టుకున్న మద్యం సీసాలను ఆరు నెలల తర్వాత లెక్క ప్రకారం పై అధికారుల అదేశాల మేరకు ధ్వంసం చేయాలి. కాని ఎక్సైజ్ శాఖ దాడి లో పట్టుబడిన మద్యంను లెక్కల ప్రకారం ధ్వంసం చేయకుండా తక్కువ మద్యాన్ని ధ్వంసం చేసి లెక్కల్లో మాత్రం సరిగ్గా చూపుతున్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా మహాసభలు

## సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం

**అక్షరవిజేత,విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) విశాఖపట్నం జిల్లా మహాసభలు గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావును యూనియన్ నాయకులు, సభ్యులు సత్కరించారు. 2001-02 సంవత్సరాల్లో నిమ్మరాజు విశాఖలో ఆంధ్రభూమి బ్యూరో చీఫ్ గా పనిచేశారు. అదేకాలంలో యూనియన్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూనియన్ సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ కన్వీనర్ గా విశాఖ అర్బన్ కమిటీని ఏర్పాటు చేసి, అప్పట్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ఇళ్లస్థలాల సమస్యలను నాటి జాయింట్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి, కొంతమేర పరిష్కారానికి కృషి చేశారు. జర్నలిస్టులపై దాడులు జరిగినపుడు అప్పటి నగర పోలీస్ కమిషనర్ ఎ.కె ఖాన్ దృష్టికి తీసుకెళ్లి దోషులకు శిక్షపడేలా చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక మూతబడిన సందర్భంలో జర్నలిస్టులు, ఉద్యోగులకు మద్దతుగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు ఆంధ్రభూమిలో నిమ్మ రాజుతో కలిసి పనిచేసిన, నాడు కొత్తగా నియమితులై నేడు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పలువురు నాటి మధుర జ్ఞాపకాలను ఓసారి మననం చేసుకుంటూ చలపతిరావును అభినందించారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రస్తుత అదనపు డైరెక్టర్ శ్రీమతి ఎల్.స్వర్ణలత నాడు డిప్యూటీ డైరెక్టర్ గా జర్నలిస్టు మిత్రులకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు ప్రకటించారు.




ఈ మహాసభల్లో ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యవర్గ సభ్యుడు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు ఏచూరి శివ, సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు కే రాము, విశాఖ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, కె.చంద్రమోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, స్థానిక నాయకులు వాల్మీకి నాగరాజు, డి.హరనాథ్, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అక్షరవిజేత కోదాడ**మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఆత్కూరి హనుమంతరావు ఇటీవల ఆనారోగ్యంతోమృతిచెందాడు .ఆయన దశదినకర్మ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కాసాని వెంకటేశ్వర్లు సోమవారం 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నదానిలో కొంత మేర సేవకార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు శ్రీనివాసరావు, పెద్దారపు సైదులు, తెల్ల గోర్ల కొండ, వెలుట్ల వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

# యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నడిగూడెం మండల పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక



**అక్షరవిజేత కోదాడ** కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మండ లో సోమవారం నాడు పాస్టర్స్ నూతన కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ మండల అధ్యక్షులుగా కె. యేసురత్నం, వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన రత్నం, సెక్రటరీ రాజు ట్రెజరర్ గోపినాదు మెంబర్స్ జాన్ మార్క్, మహేష్, జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ రేవా. సిహెచ్ లూకా కుమార్,వైస్ చైర్మన్ రేవ వి విశ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ మెంబర్స్, రేవ జి ఆర్ అబ్రహాం, రేవ ఎం డి.దానియేలు, పాల్గొన్నారు

# నిరుపేదలు లేని సమాజం కోసం నిత్యం కృషి చేస్తా

## ఎన్ ఆర్ ఐ గుబ్బపు మచ్చేందర్

**అక్షర విజేత,నారాయణఖేడ్:** ఖేడ్ నియోజకవర్గం లోని నగల్ గిద్ద మండల్ లో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను ఎన్ ఆర్ ఐ గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముక్తాపూర్ గ్రామానికి చెందిన బేకరీ సరేమ్మ ఉండటానికి ఇళ్లులేని వారి ఇంటి పెద్దదిక్కు చనిపోయిన విషయం తెలుసుకొని నెల రోజుల వరకు నిత్యావసర సరుకులను అందుంచినారు. ఈ సందర్భంగా ఎన్నారై గుబ్బపు మాచందర్ మాట్లాడు...,.నిరుపేదలు లేని సమాజం కోసం నిత్యం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం, నవీన్ కుమార్ , సెక్రటరీ రాజకుమార్ , రామప్ప, నరసప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# నర్సంపేట పట్టణ సమస్యలపై దృష్టి సారించండి

**బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్**



**అక్షర విజేత నర్సంపేట**నర్సంపేట పట్టణం కాంతి వెలుగులతో విరజిల్లాలని.. నర్సంపేట మోడల్ సిటీగా రూపుదిద్దే కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్ తీసుకొచ్చి నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో. నడిపించాలని సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే కృషి వల్లనే మోడల్ సిటిగ రూపుదిద్దే కార్యక్రమం జరిగిందని బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ అన్నారుసెంట్రల్ లైటింగ్ లో భాగంగా నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు నందు అరవింద టాకీస్ నుండి మినిస్ట్రీడియం వరకు 46 సెంట్రల్ లైటింగ్ పోల్స్ వేయించి.. వాటికి ఇరువైపులా 86 లైటింగ్ బల్బ్స్ అమరచగా.. గత కొన్ని నెలలుగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల 27 బల్బులు మాత్రమే వెలుగుతున్నాయి.. ఈ విధంగా నర్సంపేట పట్టణం మొత్తం మెయిన్ రోడ్డు మీద సెంట్రల్ లైటింగ్ బల్బ్స్ వెలగడం లేదు. సెంట్రల్ లైటింగ్ పోల్స్ కు అమర్చిన రేడియం లైట్స్ కూడా ఏ ఒక్క పోల్ కు వెలగడం లేదు.మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తూ.. కాలిపోయిన సెంట్రల్ లైటింగ్ బల్బులను పట్టించుకునే నాధుడే లేడు.పలు వార్డుల్లో గతంలో నాలుగు బాటల కూడలిలో పెద్ద లైట్లు అమర్చితే..కాలిపోయినయని వాటిని తీసేసి.. నేటికీ సంవత్సరం అవుతుంది. కమిషనర్ గారిని ఏఈ గారిని అడగగా వారు రిపేరుకు వెళ్లాయి అని సాకులు చెబుతున్నారు.నర్సంపేట మెయిన్ రోడ్ల పైన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో.. కొంతమంది సమస్యను వాట్సప్ గ్రూపులో పెడితే స్పందించిన అధికారులు.. తాత్కాలిక మరమ్మతులు చెయ్యగా అది రెండు రోజులకే మళ్లీ బొందల మాయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ఇకనైనా మున్సిపల్ అధికారులు మేలుకొని పట్టణంలోని సమస్యల పైన తగు చర్యలు తీసుకోగలరు %ం% తీసుకొని ఎడల మున్సిపాలిటీ కార్యాలన్నీ ముట్టడికి చేస్తామని తెలిపారు

# బడ్జెట్‌లో చేనేతకు చేయూత లేదు



**అక్షరవిజేత,పాపన్నపేట**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేతకు చేయూత నివ్వలేదని తెలంగాణ రాష్ట్ర అఖిలభారత పద్మశాలీ సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు నేత ఆరోపించారు. నూతన సంస్కరణలు పారిశ్రామిక విధానం వల్ల చేనేత మనుగడ అత్యంత సవాల్లతో కూడుకొందన్నారు. నిత్యం యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి వలె తన కొత్త కొత్త డిజైనులతో నేటికి తన అభివృద్ధి మనుగడను కొనసాగిస్తుందన్నారు. చేనేత వస్త్రాలను దేశ విదేశాలకు ఎగుమతి చేసుకుంటూ జిఎస్‌టి రూపంలో ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలు సమకూరుస్తున్నప్పటికి బడ్జెట్ రూప కల్పనలో చేనేతకు ప్రభుత్వాలు తీరని అన్యాయాలు చేస్తున్నాయని విమర్శించారు.ఈ బడ్జెట్‌లో రూ.369.7 కోట్లు కేటాయించారని,ఇందులో చేనేతకు రూ.187 కోట్లు, మరనేతకు రూ.153 కోట్లు దీనిలో సిబ్బంది జీతభత్యాలు రూ.15 కోట్లు పోగా,రూ.172 కోట్లు చేనేతకు ఏవిధముగా సరిపోతుందనేది ముఖ్యమంత్రికి,చేనేత మంత్రికే తెలియాలన్నారు. చేనేత మిత్ర పథకానికి రూ.100 కోట్లు కేటాయించాలని,త్రిఫ్ట్ ఫండ్ గత 6 నెలలుగా లబ్దిదారుని ఖాతాలో జమచేయలేదన్నారు. దీనికి రూ.50 కోట్ల వరకు అవసరముంటుందని,చేనేత మగ్గాల ఆధునీకరణకు రూ.100 కోట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు. గత10 సంవత్సరాలుగా చేనేత వర్క్ షెడ్ పథకం గత పాలకులు అమలు పర్చలేదని,ప్రస్తుతం వెంటనే ఈపథకాన్ని అమలు పరచాలన్నారు.

దీనికి రూ.200 కోట్లు అవసరమవుతాయని,రాష్ట్ర వ్యాప్తంగా టెస్కో షోరూములు,ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ ముందుచూపుతో ఉత్పత్తిదారుల నుండి నేరుగా కొనుగోలుదారునికి నాణ్యమైన చేనేత వస్త్రాలను అందించాలని రాష్ట్ర వ్యాప్తంగా 40 షోరూంలను ఏర్పాటు చేసారని గుర్తు చేశారు.అవన్నీ ప్రస్తుతం ఆధునీకరించబడక శిథిలావస్థలో ఉన్నాయని, వీటిని ఆధునీకరించడానికి రూ. 100 కోట్లు అవసరమవుతాయన్నారు.దీని వల్ల చేనేత వస్త్రాలు అమ్మకాలు పెరిగి చేనేత కార్మికులకు ఉపాధి పెరుగుతుందని సూచించారు. చేనేత సహకార సంఘాల నుండి కొనుగోలు చేసిన టెస్కో సహకార సంఘాలకు కోట్లాది రూపాయలు బకాయి ఉన్నదని,దీనిపై బడ్జెట్‌లో ఊసే లేదని దుయ్యబట్టారు. రైతుల రుణమాఫి చేసిన విధముగానే వ్యవసాయం తరువాత అతిపెద్ద ఉపాధి రంగమైన చేనేత సహకార సంఘాలకు బ్యాంకు రుణాలను, చేనేత కార్మికుల,వ్యక్తిగత రుణాలను వెంటనే మాఫి చేయాలని కోరారు.దీనికి గాను రూ.150 కోట్లు కేటాయించాలని చెప్పారు.ఈసమస్యల పరిష్కారం దిశగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలి కానీ, గుడ్డెద్దు చేనులో పడ్డ విధముగా బడ్జెట్ కూర్పు ఉంటే వ్యవస్థలు ఏవిధముగా పురోగతి సాధిస్తాయని దుయ్యబట్టారు.వెయ్యి మందికి ఉపాధి కల్పించే సంస్థలకు ముఖ్యమంత్రి పరిశ్రమల మంత్రుల సాగిలపడి వేల ఎకరాల భూములు ఇచ్చి సబ్సిడీలు ఇస్తూ డైనింగ్ టేబుల్ల మీద పంచభక్ష పరమాన్న భోజనాలు పెడుతూ వారికి ఎక్కడలేని ఊడిగం చేస్తున్నారని,అదే లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేతకు చేయూత నివ్వకపోవడం అంటే పాలకుల దృష్టిలో ఎంతటి వివక్షాపూరితమైన మానసిక స్థితి ఉన్నదో తెలుసుకోవచ్చని ఆరోపించారు.ఇప్పటికైనా పాలకులు స్థానికత దేశీయ ఉత్పత్తి రంగంపై ఈగడ్డ బిడ్డలుగా,ఈప్రాంత వాసులుగా,ఈవ్యవస్థల మీద ప్రేమతో చేనేత మనుగడకు చిత్తశుద్ధితో స్పందించి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను తక్షణమే జరిపించి, చేనేత వర్గాలకే వాటిపై సంపూర్ణ అధికారం ఉండేటట్టు చేయాలని తద్వారా సహకార సంఘాల అడ్మినిస్ట్రేషన్ ఈ వర్గాల చేతులో ఉండడం వలన చేనేతకు న్యాయం జరుగుతూ,ప్రభుత్వాల ద్వారా ఆర్థిక సామాజిక న్యాయం జరుగుతుందన్నారు.ఇప్పటికైనా ఈదిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని కోరుతూ పై సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి సంఘాలు,చేనేత కార్మిక సంఘాలు,రాజకీయ నాయకులు,సంఘటితంగా పోరాటాలు చేస్తూ చేనేత వృత్తిని,ఆత్మగౌరవాన్ని, రాజకీయ వాటాకు న్యాయం చేసుకుందామని వనం నర్సింలు పిలుపునిచ్చారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2వ కాబినెట్ సమావేశం

**అక్షర విజేత, ఎల్బీ.నగర్** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 102 ఎ 2వ కాబినెట్ సమావేశం వనస్థలిపురం లోని వాసవి క్లబ్ లో సభా అధ్యక్షులు సూరిశెట్టి నర్సింహా ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ముఖ్య అతిదులు గా ఇంటర్నేషనల్ సెక్రటరీ నాగభూషణం, మాజీ గవర్నర్ లు గంప నాగేశ్వర్ రావు, విట్ట దూరయ్య వైస్ గవర్నర్ లు పొండు రంగయ్య,డా,, ఆనందం కాబినెట్ జాయింట్ సెక్రటరీ అత్తులూరి చంద్రమౌళి గుప్త, భాస్కర్ గుప్తా, ఇరుకుమళ్ళ పద్మజ ప్రోగ్రామ్ చైర్మన్ నర్సింహులు 50 క్లబ్ లకి సంబంధించిన ఆర్సీ లు,జెడ్ సీ లు అధ్యక్షులు సెక్రటరీ లు, కోశాధికారు లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లు జిల్లా ఆఫీసర్ లు తదితరులు పాల్గొని మాటాడుతూ.. ఇంటర్నేషనల్ స్థాయి లో 2000/-వరకు క్లబ్ లు పని చేస్తున్నాయని లక్ష మంది సభ్యులు, ప్రతి సంవత్సరం వంద కోట్ల వరకు సేవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇంటర్నేషనల్ స్థాయి లో వున్న 31 మంది గవర్నర్ లలో 102 ఎ గవర్నర్ చాలా బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు.నూతన క్లబ్ లను ప్రారంభించిన ఆర్సీ లకు ప్రోత్సాహకంగా వెండి కప్పులు గవర్నర్ కు అందించారు.సేవా శాశ్వతమని అది సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.




# గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ

**అక్షర విజేత,నారాయణఖేడ్:** నియోజకవర్గ నమస్తే తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు శ్రీకాంత్ దేశాయి గారి



నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపిన గుట్టపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మెన్ గుట్టపు మచ్చేందర్ గారు.అనంతరం వారి దంపతులను సన్మానించిన గుట్టపు మచ్చేందర్ వారితో పాటుగా రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,%ూవీజ% మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నాయకులు గుట్టపు శ్రీనివాస్,హర్షవర్ధన్ రెడ్డి ఉన్నారు.

# అనాధాశ్రమానికి చేయూతనివ్వాలి

**ఉపముఖ్యమంత్రిని కలిసిన శనగల. జగన్ మోహన్**



**అక్షరవిజేత కోదాడ**కోదాడ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థకు చేయూతనందించి ఆదుకోవాలని ఆ సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ ఉప ముఖ్యమంత్రి బట్టి. విక్రమార్కను కోరారు. ఆదివారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశ్రమంలో ఉంటున్న అనాధల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ దాతల సహకారంతో సేవా సంస్థను నిర్వహిస్తున్నామన్నారు. ఆశ్రమంలో అనాధలు, దివ్యాంగులు ఆశ్రయం పొందుతున్నారని వారికి ఆధార్ కార్డులు లేకపోవడంతో పెన్షన్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అనాధల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆధార్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు కోదాడలో తమ సంస్థకు స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలని కోరారు

# మొక్కలు నాటిన సింగరేణి చైర్మన్ బలరాం



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సింగరేణి భవన్ లో సీ అండ్ ఎండి ఎన్.బలరామ్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటడం జరిగిందన్నారు. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## దర్గా దగ్గర పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు



అక్షర విజేత సిద్దిపేట ఆగస్టు 1 తారీకు మరియు 2 తారీకు సాయంత్రం వరకు జరుగు బందారం దర్గా ఉర్సు ఉత్సవం కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ముస్లిం కుల పెద్దలతో కలిసి దర్గా చుట్టుపక్క పరిసర ప్రాంతాలు పార్కింగ్ ప్రదేశాలు ఎగ్జిట్ ఎంట్రీ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ బందారం దర్గా ఉర్స్ ఉత్సవం కార్యక్రమంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఉర్సు ఉత్సవాలకు వచ్చే ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతంగా ఉత్సవాల్లో పాల్గొనాలని సూచించారు.

## ఆస్తి వివాదాలతో హత్య



అక్షర విజేత అలంపూర్:కర్నూలు జిల్లా సుంకేసుల డ్యామ్ కొత్తకోట గ్రామ సమీపంలో ఉదయం 8-9 ఉదయం సమయంలో తెలంగాణ రాష్ట్రం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన శేషి రెడ్డి అగ్గిపుల్ల అనే వ్యక్తిని అతని సొంత సోదరులైన చిన్న నాగిరెడ్డి మహేశ్వర్ రెడ్డిలు పెద్ద ధన్వాడ గ్రామం వద్ద ఆస్తి వివాదాలతో హత్య చేసి అనంతరం అతని శవాన్ని మోటార్ సైకిల్ పై తెచ్చి సుంకేసుల -కొత్తకోట గ్రామాల మధ్య పడేసి వెళ్లారు, వీరు సదరుశవాన్ని మోటార్ సైకిల్ పై తెస్తూ ఉండగా అనుమానంతో కొందరు వ్యక్తులు ఫోటోలు తీయగా వాటి ద్వారా శవం యొక్క నిందితుల యొక్క వివరాలు తెలిసినవి కోడుమూరు సిఐ, సి.బెళగల్, గూడూరు ఎస్ఐ నేర స్థలంలో పరిశీలించుచున్నారు

## పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నీ కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం వెనుక బడిందని, పాలకుర్తి నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే అడిగిన విషయాలకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన వారిలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా రామచంద్రనాయక్, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తదితరులు ఉన్నారు

# డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

## ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

అక్షర విజేత చెన్నారావుపేట డాక్టర్ల నిర్లక్ష్యం తో గిరిజన విద్యార్థి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాలో చోటు చేసుకుంది..హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్ లో జ్వరంతో బాలుడు మృతి చెందగా డాక్టర్ల నిర్లక్ష్యం తో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.నిన్న ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్షన్ వేశారని చెబుతున్నారు. ఆ ఇంజక్షన్ వికటించే ఈ రోజు బాలుడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.విషయాన్ని





తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మండల నాయకులు బాలుడి స్వ గృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలుడి జీవన్ తండ్రి భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తున్నాడు..ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ వీరారెడ్డి మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి ఎల్లాయగుడెం మాజీ ఎంపీటీసీ రమా బాయి మైబు సింగ్ రాథోడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్ బాణోత్ రమేష్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## రానున్న స్థానిక ఎన్నికలకు

# బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి రామ్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్)గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంతో బిజెపి కార్యకర్తలు పోరాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలని బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను మరచి బడ్జెట్ లో వాటికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. బీసీ, ఎస్సీ ,రైతు డిక్లరేషన్ అంటూ ఎన్నో డిక్లరేషన్ పేరుతో ఎన్నికలలో ఓట్లు వేయించుకొని ఎన్నికల సమయంలో చెప్పిన డిక్లరేషన్ కి బడ్జెట్ కేటాయింపులకు ఏలాంటి సంబంధం లేకుండా కేటాయించారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారికి కూడా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ గతే పడుతుందన్నారు. ఇటీవల స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆ దిశగా మండల నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అన్నారు. గ్రామాలలో వార్డు సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు సొసైటీ చైర్మన్లు జెడ్పిటిసి రిజర్వేషన్ ల వారీగా అభ్యర్థులను సిద్ధం చేసి కార్యకర్తలు అందరూ వారి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రజల నుంచి మంచి పేరు తెచ్చుకున్న వారే ఎన్నికలలో గెలుపొందుతారని ఇటీవల ఎంపీ ఎన్నికలలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన గెలిపించలేదని ప్రజల ఆదరణ ఉన్నవారికి ప్రజలు పట్టం కట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎంపీ రఘునందన్ రావు మరియు ఈటల రాజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం



చూపిస్తామని అన్నారు. అలాగే మండలంలో కొండపోచమ్మ జలాశయం నింపి కాలువల ద్వారా రైతులకు నీళ్లు, 24 గంటల విద్యుత్ అందించే వరకు అధికార పార్టీతో పోరాటం చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలో భారత దేశాన్ని మూడవ ఆర్థిక శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్నిటిని గ్రామస్థాయి ప్రజల వరకు తీసుకెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రమేష్ గుప్తా,కానుకంటి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, రాజేందర్ సింగ్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య,తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింలు,కుంట సత్యం ,ప్రధాన కార్యదర్శి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ఏపీ శ్రీనివాస్ ఓబిసి మోర్చా అధ్యక్షులు కిసాన్ మోర్చా అధ్యక్షులు పాండు సింగ్ పంజా మధు బీజేవైఎం మండల అధ్యక్షులు మర్కుక్ మండల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ కొండ బాలకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

## బషీరాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ నారాయణరెడ్డి

అక్షర విజేత ,తాండూరు: బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సిఐ అశోక్ తో కలిసి తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి కి ఎస్ఐ రమేష్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో గౌరవ వందనం చేసి పూల బోకెన్ ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలు కేసులకు సంబంధించిన వివరణ అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంలో ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు పక్కనే ఉండడం వల్ల కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి అని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారునికి మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి, డయల్ నెంబర్ 100కు చేసిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలి అన్నారు.నిఘా ఏర్పాటు చేయాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల విగ్రహాలపై ప్రత్యేకంగా ప్రత్యేక నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సైబర్ నేరాలు బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేటట్లుసూచనలు చేయాలి, గ్రామాలలో సిసి కెమెరాలు ఉండేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బషీరాబాద్ ఎస్సై రమేష్ కుమార్ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజేత

## రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి



అక్షర విజేత రాజేంద్రనగర్రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్దేవులపల్లి లో ఆషాడ బోనాలు పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ లోని బంగారు మైసమ్మని దేవాలయం టీఎన్జీవోస్ కాలనీ, కాటేదాన్ గణేష్ ననర్ లో తొట్టెల పలాహార బండ్ల ఊరేగింపు లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కోరారు.

## జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

**టిడిపి పొలిటిబ్యూరోసభ్యుడు రామకృష్ణుడు.**

అక్షర విజేత కోటనందూరు.2024...25 ఆర్థిక సంవత్సరంలో తుని నియోజవర్గంలో ఎన్ఆర్జీఎస్ద్వారా 15 కోట్ల



రూపాయలతో ప్రతిపాదించిన పనులు అన్నింటిని యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు సంబంధిత అధికారులను ఆదేశించారు.తుని నియోజకవర్గంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు జిల్లా అధికార్లను ఆదేశించారు.తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతోయనమల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్.ఆర్.జీఎస్...డీఆర్.డీ.ఏ,సహా పలు శాఖాధిపతులు నియోజకవర్గంలో తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను యనమలకు వివరించారు.ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ ఎన్ఆర్జీఎస్ ద్వారా గడిచిన ఆర్థిక సంవత్సరంలోని 6 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో 9 కోట్ల రూపాయలతో మొత్తం 15 కోట్లలో ప్రతిపాదనలను రూపొందించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు ఈ పథకం కింద పేదలకు ఉపాధి గ్రామాల అభివృద్ధి చెంది తద్వారా పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు అభివృద్ధి పనుల్లో అలసత్వం చూపితే ఉపేక్షించేది లేదని రామకృష్ణుడు స్పష్టం చేసిన ఆయన విద్యార్థులకు కిట్లు పంపిణీ లో లోటు పోటు లేకుండా చూడాలని ఆదేశించారు.అదేవిధంగా ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని సూచించారు.ఈసమావేశంలోసీనియర్ నేతలు యనమల రాజేష్ సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,గాడి రాజబాబు తదితరులు పాల్గొన్నారుమొండి బకాయిలను రికవరీ చేయండి.. చోద్యం చేస్తే దండనతప్పదు. యనమల తుని నియోజకవర్గం పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో (సొసైటీలు) అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సహకార శాఖ అధికారులను ఆదేశించారు. డిసిసిబి.. సీఈవో, డి సి ఓలతో తుని, కోటనందూరు, తొండంగి సొసైటీల ఆర్థిక వ్యవహారాలపై యనమల సమీక్షించారు. కోటనందూరు సొసైటీలో రెండున్నర కోట్లు, తుని సొసైటీలో కోటి 95 లక్షలు, కొండంగి సొసైటీలో కోటి రూపాయలు బకాయిలు ఉన్నట్లు తేలినందున తక్షణమే వీటిని రికవరీ చేయాలని ఇందుకు సంబంధించిన నివేదికను అంద చేయాలని ఆయన ఆదేశించారు.

# అస్తవ్యస్తంగా రోడ్డు పనులు

**అవస్థలు పడుతున్న గ్రామస్తులు**

**ప్రభుత్వాలు మారిన ప్రజల బాధలు పట్టించుకునే**

**నాధుడే లేడు అమ్ముల బాల నర్సయ్య**

అక్షర విజేత కొండపాక సిద్దిపేట రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా బందారం గ్రామంలోని అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం ఇబ్బంది పడుతున్న ప్రజలు వాహనదారులు. కొండపాక మండలం బందారం గ్రామంలో రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అసంపూర్తిగా రోడ్డు నిర్మించడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు, సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పోయినా మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజలు వాహనదారులు ఎంత ఇబ్బంది పడ్డా కూడా పట్టించుకునే నాధుడే లేరు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది బందారం గ్రామస్తులు పడే ఇబ్బందులు వర్ణనాహితంగా ఉన్నాయని మండిపడ్డాడు. సిద్దిపేట రింగ్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ను అడిగితే పొంతలు లేని సమాధానాలు చెబుతు విషయాన్ని పట్టించుకోవడంలేదని ప్రభుత్వం కూడా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ఉండడంతో వారి లోపాయిస్తి ఒప్పందాలే కారణం అంటూ ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై ప్రభుత్వము తగు. చర్యలు తీసుకుని బంగారం



రోడ్డు ఊర చెరువు నుండి పాఠశాల వరకు గ్రామం మధ్యలో రోడ్డు నిర్మించాలని అన్నారు. నిర్మించకపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులకు గురి కావడంతో పాటు మోటార్ సైకిల్ పై వెళ్లే వాహనదారులు కంకర రాళ్లు తగిలి కింద పడిపోవడంతో కాళ్లు చేతులు విరిగి దావకానల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంది. పైగా వర్షాకాలం మొత్తం బురదతో, నీటి గుంటలతో నిండి ఉన్నాయి. వెంటనే రోడ్డు పనులు చేపట్టే విధంగా ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొమురయ్య మల్లేశం యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు

- దరఖాస్తును పరిశీలిస్తున్నకేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ
- త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందం
- వచ్చే ఏడాది నుండి ప్రయోగాత్మకంగా ఆర్జీ-2 సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభం
- ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుతగా రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది.




ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని ఎండీ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుండి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుండి ఒక అనుమతి లేఖను(నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది.ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను పాఠశాల క్రీడా మైదానం ప్రయోగ శాలలు ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.

కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ ఛైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు కంప్యూటర్లు ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ ఛైర్మన్కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com